

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
సోమవారం 3 మార్చి 2025





రంజాన్ వేళలు
ఇఫ్తార్ - సోమవారం
సాయంత్రం - 6.28
సహర్ - మంగళవారం
ఉదయం - 5.10



నివాళులర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

శ్రీపాదరావుకు ఘన నివాళి

రంగారెడ్డి అర్బన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లో ఘనంగా నివాళులర్పించారు. శ్రీపాదరావు చిత్రపటానికి కలెక్టర్ నారాయణరెడ్డి పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేశారు. కలెక్టరేట్ ఏవో సునీల్, డీపీఆర్వో వెంకటేశం, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

వ్యసనాలకు దూరంగా ఉండాలి

» ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

రంగారెడ్డి అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, మత్తుకు, జూదానికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. మంచాల మండల పరిధిలోని బండలేమూర్‌లో ఆదివారం మార్నింగ్‌వాక్‌లో పాల్గొని డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై యువతకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు మార్గాలు పట్టేందుకు గంజాయి, మత్తుపదార్థాలు సమస్యగా మారాయన్నారు. డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడితే కుటుంబాలు వీధిన పడుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లలకు ఫోన్‌ను సాధ్యమైనంత దూరంగా ఉంచాలన్నారు. వాహనాలు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్సై సతీష్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్.. ప్లీజ్!


త్వరలో ఖాళీ కానున్న ఐదు సీట్లు
రేస్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు
ఉమ్మడి జిల్లా నుంచి ముమ్మర ప్రయత్నాలు
పోటీలో మధుయాష్కీ, వంశీచందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సింగిరెడ్డి, మలిపెద్ది

ఎమ్మెల్సీ పదవులపై నేతల ఆశలు



పెద్దల సభలో అడుగుపెట్టేందుకు ఉమ్మడి జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నేతలు ముమ్మరంగా పోటీ పడుతున్నారు. 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. ప్లీజ్' అంటూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అవకాశం కోసం రాష్ట్ర నాయకత్వంతో పాటు ఢిల్లీ పెద్దలనూ కలుస్తున్నారు. త్వరలో ఎమ్మెల్యే కోటాలో శాసన మండలికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో 29వ తేదీ నాటికి ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. వీటి భర్తీకి 20న ఎన్నికలు నిర్వహించేలా నోటిఫికేషన్ కూడా వెలువడిన సంగతి తెలిసిందే. మొత్తం ఐదు స్థానాల్లో నాలుగు కాంగ్రెస్‌కు దక్కే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లా నుంచి ఒక్కరికైనా అవకాశం లభిస్తుందా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది.

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 2: పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అనేక మంది ఆశావహులు ఈ పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో వివిధ కారణాల వల్ల టికెట్ లభించని కొందరికి నామినేటెడ్ పదవులు ఇస్తామని అప్పట్లో పార్టీ అధినాయకత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు పలువురికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి సర్దుబాటు చేసింది. ఇంకా కొందరికి ఎలాంటి పదవులు దక్కలేదు. వీరిలో కొందరు పెద్దల సభలో అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ అధిష్ఠానాన్ని కోరుతున్నారు.



కలిసిరానున్న సామాజిక సమీకరణాలు

ప్రస్తుతం రేస్‌లో మాజీ ఎంపీ మధుయాష్కీ, మాజీ ఎమ్మెల్యేలు వంశీచందర్‌రెడ్డి, మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడి తదితరులు ఉన్నారు. గత ఎన్నికల్లో ఎల్‌బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందిన మధుయాష్కీ ఎమ్మెల్సీ సీటు కోసం

మిగతా 7వ పేజీలో...

సమాచారం

మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

చేవెళ్ల, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మండలంలోని స్వర్ణభారత్ ట్రస్టు ముచ్చింతల్‌లో మగ్గం వర్క్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు యూనియన్ రసెట్ డైరెక్టర్ జీఎస్‌ఆర్ కృష్ణ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్టు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో మగ్గం పని నేర్చుకునేందుకు 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందేవారు 19 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఉచిత శిక్షణతోపాటు భోజనం, వసతి సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. ఆధార్, రేషన్ కార్డుతోపాటు మూడు పాస్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు. శిక్షణ పొందేందుకు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు అర్హులని తెలిపారు. రాయడం, చదవడం తప్పనిసరిగా వచ్చి ఉండాలని, మరిన్ని వివరాలకు 78931 21143, 93914 87797, 91771 41712 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
షాద్‌నగర్‌లో మోడల్‌గా జూనియర్ కళాశాల నిర్మాణం

7

ట్యాంకుల మరమ్మతులకు నిధులు

» ప్రారంభమైన పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రంగారెడ్డి అర్బన్, మార్చి2(ఆంధ్రజ్యోతి): 'భగీరథ ఏమిటీ వృథ' అనే కథనానికి అధికారులు స్పందించారు. సంగెం, బైర్కాన్‌పల్లి గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిధులు కేటాయించారు. ఎస్డీఎఫ్ నిధులతో బైర్కాన్‌పల్లిలో భగీరథ నీటిని ట్యాంకులోకి ఎక్కించడానికి పైప్ లైన్ పనులు ఆదివారం మొదలుపెట్టారు. గ్రావిటీతో ఎక్కే పరిస్థితి లేకపోవడంతో మోటర్ ఏర్పాటు చేస్తున్నారు. సంగెంలో వాటర్ ట్యాంకుకు స్లాబ్ వేయడానికి జీపీ నిధులు కేటాయించామని, సోమవారం పనులు ప్రారంభిస్తామని ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు. భగీరథ నీరు రాని ఇళ్లకు ట్యాంకర్‌నీటిని అందిస్తామని తెలిపారు.



బైర్కాన్‌పల్లిలో కొనసాగుతున్న పనులు



మాల్‌లో వృథాగా బస్టాండ్, దుకాణ సముదాయం

గోల్‌మాల్

వృథాగా దుకాణ సముదాయం, బస్టాండ్

ప్రాంతీయ విభేదాలతో నిరుపయోగం
వేలంపాటలో ముందుకు రాని వ్యాపారులు
వినియోగంలోకి తేవాలని కోరుతున్న మాల్ గ్రామస్తులు
పార్కింగ్‌కు వాడుకుంటున్న వాహనదారులు

యాచారం, మార్చి 2(ఆంధ్రజ్యోతి): దాతల సహకారంతో బస్టాండ్ నిర్మించారు. రైతుల కోసం కూరగాయల విక్రయానికి దుకాణ సముదాయం కట్టారు. అంత బాగానే ఉన్నా రాజకీయ నాయకుల ప్రాంతీయ విభేదాలతో దశాబ్ద కాలంగా వృథాగా మిగిలిపోయాయి. అటు ప్రయాణికులతో బస్టాండ్.. రైతులు, వినియోగదారులతో కళకళలాడాల్సిన దుకాణ సముదాయం వినియోగంలో లేక మండలంలోని మాల్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మాల్ మేజర్ గ్రామ పంచాయతీ కొంత రంగారెడ్డి, మరికొంత నల్గొండ జిల్లా పరిధిలో ఉండడంతో ఇబ్బందులు మొదలయ్యాయి. 1993లో అప్పటి మాల్ సర్పంచ్ లిక్కిజంగారెడ్డి, నల్లవెల్లి సర్పంచ్ ఎండీ రబ్బానీ దాతల సహకారంతో నాగార్జున సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై

మిగతా 8వ పేజీలో...

సౌకర్యాలు కల్పించాలి



దుకాణ సముదాయం ఆవరణలో సంపు నిర్మించడంతోపాటు వాటర్ ట్యాంకు నిర్మించి ప్రతి దుకాణానికి తాగు నీటి వసతితోపాటు మూత్రశాల, మరుగుదొడ్డి సౌకర్యం కల్పిస్తే వ్యాపారులు ముందుకు వస్తారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలి. మూత్రశాల, మరుగుదొడ్డి లేకపోవడం, తాగు నీటి వసతి లేకపోవడంతో షటర్లను వాడుకునేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు.

- ఐల్లయ్య, మాల్

చర్యలు తీసుకుంటాం



దుకాణ సముదాయం ఆవరణలో మినీ సంపు తోపాటు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. మాల్ సంత వేలం వేసే సమయంలోనే దుకాణాలకు వేలం వేస్తున్నా ఎవ్వరూ ముందుకు రావడం లేదు. సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకుంటాం. నీటి వసతి అంశాన్ని పరిశీలిస్తాం.

- శ్రీలత, ఎంపీవో యాచారం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

» ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

శంకర్‌పల్లి, మార్చి2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. దొంతాన్‌పల్లిలో ఆదివారం తొమ్మిదవ రాష్ట్రస్థాయి సక్సెస్ షోటోఖాన్ కరాటే చాంపియన్ షిప్ - 2025 పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేవరకు నిరంతరం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు చిన్నప్పటి నుంచే ప్రోత్సహించాలని, పిల్లల కోసం ఇంటిలో తప్పనిసరిగా ఒక లైబ్రరీని ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు మంచిమంచి పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లలు ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు తమ పిల్లలను సినిమా మాల్స్‌కు తీసుకెళ్తున్నారు తప్పితే బుక్స్ ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజునాయక్, గోపులారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్. నాయకులు సుధాకర్, లక్ష్మణ్‌నాయక్, రాజు, కరాటే మాస్టర్లు రవీందర్‌కుమార్, అనిల్, రాజు, మహేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

భక్తులతో కిటకిటలాడిన చేవెళ్ల బాలాజీ లక్ష్మీవేంకటేశ్వరాలయం

చేవెళ్ల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బాలాజీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తుల భజనలు ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ ధర్మకర్తలు దేవుని వామనాచార్యులు, కన్నా, ఈవో నరేందర్ అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జాతర మరో వారంపాటు కొనసాగనుంది. ఆలయ పరిసరాల్లో వెలసిన రంగులరాట్నాలు పిల్లల్ని అలరిస్తున్నాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలతో, పిల్లల బొమ్మలు, గాజులు, స్వీట్లు, పండ్ల దుకాణాలతో సందడి నెలకొంది. ఎక్కడ చూసినా జనసందోహం కన్పించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చేవెళ్ల సీఐలు భూపాల్ శ్రీధర్, వేంకటేశం బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.



స్వామి వారి దర్శనానికి క్యూలో భక్తులు



ఇంటింటి సర్వేలో సీపీఎం నాయకులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

మాడ్గుల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జగన్ ఆరోపించారు. మాడ్గుల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. పేదలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు గ్రామాల్లో కొంత మందికి చేతులు దులుపుకొంటున్నారని విమర్శించారు.దరఖాస్తులు రేషన్ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు రుణమాఫీ చాల మందికి కాలేదని, ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వెంకటయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కర్రంటు స్తంభాలు



ఓ రైతు దాదాపు కిలోమీటర్ మేర పొడవాటి కర్రలను పాతాడు. వాటికి విద్యుత్ వైర్లను బిగించి వ్యవసాయ బోర్‌కు కరెంట్ సౌకర్యం కల్పించుకున్నాడు. యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన యాదయ్య తన పొలంలో ఇటీవల బోర్ వేశాడు. బోర్‌కు కరెంట్ కనెక్షన్ కావాలంటే కనీసం నాలుగైదు స్తంభాలు కావాలి. స్తంభాల కోసం ట్రాన్స్‌కో అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. విధిలేక 12 కర్రలు పాతి ఎల్టీ లైన్ వేసుకొని పొలానికి విద్యుత్ కనెక్షన్ తీసుకున్నాడు. భారీ ఈదురుగాలులకు కర్రలు పడిపోయినా, విరిగిపోయినా ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందుతున్నాడు.

యాచారం, మార్చి 2(ఆంధ్రజ్యోతి)

పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకం

కడ్తాల్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకమని ప్రముఖ పర్యావరణవేత్త సాయిభాస్కర్‌రెడ్డి, అయిస్టర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సింగాడే సునీల్ అన్నారు. ప్రకృతి ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులు ప్రాథమికదశ నుంచే గుర్తించి మసలుకోవాలని వారు అన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లిలో గల ది ఎర్త్ సెంటర్‌లో కౌన్సిల్ ఫర్‌గ్రీన్ రెవల్యూషన్, అయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన సస్టైనబుల్ ఎకో అడ్వెంచర్ శిబిరం ఆదివారం సాయంత్రం ముగిసింది. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, యువకులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులకు అడవులు, జంతువుల పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని దాని ప్రాముఖ్యతగురించి వివరించారు. పర్యావరణ పరిరక్షణపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ సీజీఆర్ చేస్తున్న కృషిని వారు కొనియాడారు. కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ ప్రతినిధులు జ్ఞానేశ్వర్, రజనీకాంత్, అయిస్టర్ సంస్థ కోశాధికారి అనంత శర్మ, అరవింద్, వెంకటేశ్, శివ, కృష్ణవేణి, రామకృష్ణ పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన భాస్కర్ రెడ్డి, సునీల్

పౌరాణిక నాటకాలతో నైతిక విలువలు

● వీహెచ్‌పీ క్షేత్ర ప్రముఖ్ బండారి రమేశ్

షాద్‌నగర్ అర్బన్, మార్చి2 (ఆంధ్రజ్యోతి): పౌరాణిక నాటక ప్రదర్శనలతో సమాజంలో నైతిక విలువలు పెరుగుతాయని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర ప్రముఖ్ బండారి రమేశ్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని రామేశ్వరం పుణ్యక్షేత్రంలోమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారంరాత్రి శ్రీసత్య హరిశ్చంద్ర పద్యనాటకాన్నిప్రదర్శించారు. దేవాదాయధర్మదాయ శాఖ, భాషా సంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టెలివిజన్ అండ్ నాటకరంగ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా బండారి రమేశ్ హాజరై మాట్లాడారు. సమాజం సాంకేతిక విప్లవం అంటూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దూరమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజానికి నీతి, నిజాయితీ, సేవా భావాన్ని వివరించే పౌరాణిక నాటికలు, కథలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. నానాటికీ మరుగునపడుతున్న పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తున్న కళాకారులకు రమేశ్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. మయసభ ఏకపాత్రాభినయం డి.కాశన్న, శ్రీకృష్ణుడుగా జేఎస్‌వీ శివప్రసాద్, అర్జునుడిగా ఎస్.ప్రవీణ్‌కుమార్, దుర్యోధనుడిగా యం.భాస్కర్‌గౌడ్, హరిశ్చంద్రుడిగా టి.కృష్ణ, చంద్రముఖిగా కె.వనజ కుమారి తదితరులు తమ పాత్రలతో అలరించి, ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గుండేడ్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ఇంటింటి సర్వే

తలకొండపల్లి, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పడకల్ గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. నాయకులు బృందాలుగా ఏర్పడి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో అనేక మంది నిరుపేదలు తమకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు లేవని తెలిపారు. రేషన్ కార్డులు, పింఛన్లు, అంతర్గ మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం గురించి సీపీఎం నాయకులకు వివరించారు. దశాబ్దాలుగా ఇళ్లు లేక దుర్భర జీవితాలు వెల్లదీస్తున్నారని వారు అన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారిస్తామన్నారు.పెంటయ్య, రమేశ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



పులుమద్ది గ్రామంలో బీరప్ప స్వామిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పులుమద్దిలో బీరప్ప జాతర

» హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. స్పీకర్‌ను గ్రామస్థులు సన్మానించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

» దాతల సహకారం మరువలేనిది

» మోడల్‌గా జూనియర్ కళాశాల నిర్మాణం

» షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులందరికీ అన్ని వసతులతో కూడిన భవనంలో నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వరంగ సంస్థల ఛైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం మొదటి స్లాబ్ పనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా పైసా తీసుకురాకుండా దాతల సహకారంతో రాష్ట్రంలోనే మోడల్ కళాశాల భవనాన్ని నిర్మించాలన్న ఆలోచనతో అన్ని పార్టీలను ఆహ్వానించి, డిసెంబరులో పనులు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. మొదటి స్లాబ్ పూర్తయ్యాక మరో రెండు స్లాబ్‌లు వేస్తామని తెలిపారు. ప్రతీ ఫ్లోర్‌లో 14 విశాలమైన తరగతి గదులు, మూత్రశాలలు ఉంటాయని తెలిపారు. మొదటి స్లాబ్‌కే రూ.3కోట్ల వరకు ఖర్చు వచ్చిందని, భవనం పూర్తి కావడానికి రూ.15 కోట్లు కావొచ్చన్నారు. షాద్‌నగర్ నియోజక వర్గంలోని పేద విద్యార్థులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి నాణ్యమైన విద్య పొందేవిధంగా వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. భవన నిర్మాణానికి దాతల సహకారం కూడా బాగుందన్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మోడల్ భవనాన్ని నిర్మించి చూపిస్తానని తెలిపారు. భవన నిర్మాణ పనులను చెంది తిరుపతిరెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్‌లు చక్కగా చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన మోతుకులగూడ గ్రామానికి చెందిన జెట్ట మహేందర్ రూ.40వేల విరాళం ఇచ్చారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.



నిర్మానుష్యంగా రోడ్డు

భానుడి భగభగ!

» ఉదయం 10గంటలకే మండుతున్న ఎండలు

» మధ్యాహ్నం రోడ్లపై కనిపించని జనం

యాలాల, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఎండాకాలం వేడిమి మొదలైంది. మార్చి మొదటివారంలోనే భానుడి భగభగతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరుగుతోంది. దీంతో ప్రయాణికులు, ప్రజలు ఎండ తీవ్రత పెరగక ముందే గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. వయస్సుపైబడిన వారు ఎండ తీవ్రతకు ఇంటిపట్టునే ఉంటున్నారు. మార్చి మొదటి వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఏవిధంగా ఉంటాయోనని ప్రజల్లో ఆందోళన నెలకొంది.

బస్సుల్లేక ప్రయాణికుల ఆందోళన

» హైదరాబాద్‌కు బస్సులు నడపాలంటూ ఆందోళన



పరిగి బస్‌స్టేషన్‌లో ధర్నాకు దిగిన ప్రయాణికులు

పరిగి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): పరిగి నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులు వేయాలని కోరుతూ ఆదివారం రాత్రి పరిగి బస్టాండ్‌లో ప్రయాణికులు ధర్నా చేశారు. రాత్రి 9 గంటలకు చివరి బస్సు ఉందని చెబుతున్నా ఎనిమిది గంటల తర్వాత అసలు హైదరాబాద్‌కు బస్సులు లేవని నిరసిస్తూ ప్రయాణికులు నిరసనకు దిగారు. ఆర్టీసీ ముందుగా నిర్ణయించిన సమయాల మేరకే బస్సులు నడిపిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణికులు అసలు ఇబ్బందులకు గురి చేయమని తెలిపారు. చివరి బస్సు తొమ్మిది గంటలకు ఉంటుందని, ఆ ప్రకారమే నడిపిస్తామని, కొన్ని సందర్భాల్లో ఆలస్యం కావొచ్చని చెప్పి డిపో అధికారులు నచ్చజెప్పి ఓ బస్సు వేయడంతో ప్రయాణికులు అందులో వెళ్లారు.

సీఎంను కలిసిన మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ దంపతులు

వికారాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల రమేష్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర అభివృద్ధి, వికారాబాద్ మునిసిపాలిటీకి సంబంధించిన విషయాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో మున్ముందు మరింత సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని అభ్యర్థించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన మంజుల రమేష్ దంపతులు

స్వచ్ఛ సర్వే షురూ

పట్టణాలకు స్వచ్ఛ ర్యాంకులు.. 10 అంశాలపై అభిప్రాయ సేకరణ

ప్రజాభిప్రాయమే ప్రామాణికం



తాండూరు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ర్యాంకుల ప్రక్రియ ప్రారంభమైంది. మున్సిపాలిటీల పరిధిలో స్వచ్ఛత, పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రజాభిప్రాయ సేకరణ మొదలైయింది. భారత ప్రభుత్వం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ సర్వేక్షణ్' 2024 సర్వేను పట్టణాల్లో చేపట్టింది. పట్టణంలోని జనాభాలో 30శాతం మంది ప్రజాభిప్రాయాన్ని ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా సేకరిస్తారు. మార్చి 31వరకు పట్టణాలలో ఎన్విరాన్‌మెంటల్, పారిశుధ్య విభాగాల ఆధ్వర్యంలో ఈ సేకరణ జరుగుతుంది. ఈ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను బట్టి మున్సిపాలిటీలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ర్యాంకులను కేటాయించనున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కింద ఈ సర్వే చేపట్టారు.

ప్రత్యేక యాప్

స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించేందుకు ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్‌ను సెల్‌ఫోన్‌తో స్కానింగ్ చేస్తే సర్వేఫారం, ఓటీపీ నంబర్ వస్తుంది. మీ పరిసరాల్లో స్వచ్ఛతను సాధించడంతో పొందిన పురోగతిపై సర్వేలో 10 ప్రశ్నలు ఇచ్చారు. అక్కడ పొందుపర్చిన సమాధానాల్లో ఒకదాన్ని ఎవరికి వారు ఎంచుకుని ఓటీపీ సంఖ్యను జతచేసి పంపాల్సి ఉంటుంది.

10 అంశాలు ఇవే..

రోజూ చెత్త సేకరించడానికి ఎవరైనా మీ ఇల్లు, షాపునకు వస్తారా? వ్యర్థాలను విభజించి వాహనంలోకి లోడ్ చేస్తారా? అన్నింటిని కలిపేస్తారా? మీ ప్రాంతంలో చెత్త కుప్పలు, చెత్త పేరుకుపోవడం కనిపిస్తోందా? మీ ఇంట్లో వ్యర్థాలను పడేసి తడి, పొడి చెత్తను వేరు చేస్తున్నారా? మార్కెట్‌లో, బజారులో పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటించడంలో అధికారులు ప్రభావంతంగా ఉన్నారా? మీ ప్రాంతంలో చెత్త వ్యర్థాలను నిర్వహించే ట్రిపుల్-ఆర్ కేంద్రాల గురించి మీకు తెలుసా? మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంకులకు శుభ్రం చేయడానికి లైసెన్సు పొందిన ఆపరేటర్లను నియమించుకోవాలని మీకు తెలుసా? కనిపించే చెత్త, క్రమం తప్పకుండా ఊడ్చే విషయంలో నివాసముండే ప్రాంతంలో ఎలా రేట్ చేస్తారు? అనే అంశాలు ఉన్నాయి.

#Alert# Swachh Survekshan Feedback Started

Citizens can give feedback via Vote For My City App, Swachhata App & QR codes.
Scan the QR code / visit sbmurban.org/feedback

బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చడమే లక్ష్యం



గ్రామాలు, నగరాలు, పట్టణంలో బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చాలనే లక్ష్యంతో స్వచ్ఛ సర్వేక్షణ్ చేపట్టారు. పరిశుభ్రత, పారిశుధ్యానికి సంబంధించి వార్షిక సర్వేను అక్టోబరు 2, 2019 నుంచి చేపడుతున్నారు. ఐదేళ్లుగా పారిశుధ్యంలో మెరుగైన సేవలందించి పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ ర్యాంకులను ప్రకటిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా అవార్డులు వస్తాయి. ఇప్పటికే సర్వే ప్రారంభమైంది. మార్చి 31వరకు సర్వే కొనసాగుతుంది.

- ప్రవీణ్ గౌడ్,
ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ తాండూరు

వాలీబాల్ పోటీల్లో ఏదుబాలాద్ జట్టు విజేత

అలరించిన జిల్లా స్థాయి క్రీడాపోటీలు

మేడ్చల్, మార్చి 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ఏదులాబాద్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో 40 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో ఏదులాబాద్, కౌకూర్ జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఏదులాబాద్ జట్టు క్రీడాకారులు చాకచక్యంగా ఆడి విజయం సాధించారు. ఈ సందర్భంగా కీసరగుట్ట ట్రస్టు బోర్డు సభ్యుడు సామల అమరేందర్, రిటైర్డ్ పీఈటీ రమేశ్ రెడ్డి, సీనియర్ కోచ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు బత్తుల శ్రీధర్, బింగి యుగేందర్, మాయ యాదయ్య, నాయకులు ఎంకే నాగరాజు, రాజేష్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం అవసరమైతే ఆమరణ నిరహార దీక్ష ప్రారంభిస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారం 121 రోజుకు చేరాయి.

అంజిలయ్యగౌడ్ పాటలు ఆదర్శం

» ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న



అంజిలయ్యగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గోరటి వెంకన్న, భాస్కరయోగి

పరిగి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): కవులు, రచయితలకు మాలెల అంజిలయ్యగౌడ్, పాటలు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. పీఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పరిగిలో ఇటీవల మృతి చెందిన ఎం.అంజిలయ్యగౌడ్ సంతాపసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ.. అంజిలయ్యగౌడ్ తమలాంటి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఆయన లేనిలోటు తీరనిదన్నారు. అంజిలయ్య ఆశయసాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, మాజీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు వెంకటయ్యగౌడ్, వేముల పెంటయ్య, పీఎస్‌పీఎస్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, నాయకులు బందెయ్య, పరందాములు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరిని ఆధ్యాత్మిక దారిలోకి తీసుకురావాలి

ప్రతీఒక్కరిని ఆధ్యాత్మిక దారిలోకి తీసుకురావాలని ఎమ్మెల్సీ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ పి.భాస్కరయోగి ఆధ్వర్యంతో పరిగిలోని శ్రీనివాసనగర్‌కాలనీలో జరిగిన ఫాల్గుణ సత్సంగంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక పరంపరలో అవధూతలు రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ మహాత్ములతో కలగలిపి ఉన్నాయన్నారు. సామాన్యుల జీవితాలను ఆధ్యాత్మిక మార్గంలోకి తీసుకొస్తాయని చెప్పారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ పి.భాస్కరయోగి మాట్లాడుతూ.. పరమాత్మ వైపు అడుగులు వేయాలంటే భక్తి హృదయంలో నిలబడాలన్నారు. అది అరిపోని జ్యోతిలా వెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు, పీఎస్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, నాయకులు వీరేష్, పెంటయ్యగుప్త, ఆంజనేయులు, పాండుచారి పాల్గొన్నారు.

శనగ సాగుపై అనాసక్తి

» గతేడాదితో పోలిస్తే తగ్గిన విస్తీర్ణం

» తాండూరులో 300 ఎకరాల్లో పంట సాగు



తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో సాగవుతున్న శనగ పంట

తాండూరు రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు మండలంలో శనగ పంటను అత్యధికంగా సాగుచేసే రైతులకు రానురాను ఈ పంటపై ఆసక్తి తగ్గిపోతుంది. వాణిజ్య పంటపై మొగ్గుచూపడంతో శనగపంటను వేసేందుకు రైతులు నిరాకరిస్తున్నారు. పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఆశించిన స్థాయిలో పంట చేతికిరాకపోవడం, పెట్టుబడులు కూడా రాకపోవడం వంటి తదితర కారణాలతో శనగ పంట సాగుపై రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తాండూరు మండలంలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది శనగ పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. మండల పరిధిలోని సంగెంకలాన్, జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, కొత్లాపూర్, సంకిరెడ్డిపల్లి తండా, గుండ్లమడుగుతండా, ఉద్దండాపూర్, పర్వతాపూర్, బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్, ఓగీపూర్ తదితర గ్రామాలతోపాటు మండలంలో సుమారు 300ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేస్తున్నారు. అయితే శనగపంట సాగు చేయడం మూలంగా రైతుకు పెద్దగా సాగు చేకూరడం లేదన్న ఉద్దేశంతో ఈ పంటపై రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వాణిజ్య పంటైన పత్తిపై అత్యధికంగా రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా పత్తిపంటపై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో ఎకరానికి పత్తి సుమారుగా 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులంతా ఎక్కువ పత్తి పంటనే విత్తుకోవడంతో శనగపంటపై ఆసక్తి చూపలేదు. గతేడాది మండలంలో 450ఎకరాల్లో వేరుశనగ పంట సాగుచేయగా, ఈ ఏడాది పూర్తిగా పంట సాగు తగ్గిపోయింది. కేవలం 300 ఎకరాల్లో మాత్రమే శనగ పంట పరిమితమైంది.



సమావేశంలో ఐక్యతను చాటుతున్న నాయకులు

యువత ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి

పెద్దేముల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా యువత ఆదర్శవంతమైన ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని బీసీసంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గొట్లపల్లి గ్రామంలో ఆదివారం బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నవీన్ అధ్యక్షతన యువజన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ బీసీసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో యువత బీసీ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు షకూర్, మండల అధ్యక్షుడు రేగొండి శ్రవణ్‌కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు శివలీల, నాయకులు యాలటి శ్రీనివాస్, ఉప్పరి శ్రీనివాస్, అరుణ్‌రాజ్, బస్వరాజ్, మల్లన్న, నారాయణ, చంద్రప్ప, గోరెపటేల్, కుర్వశేఖర్, శ్రీశైలం పాల్గొన్నారు.

మతం కంటే మానవత్వం మిన్న

» ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు/కడ్తాల్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): సర్వమానవాళి శ్రేయస్సే అల్లా ధ్యేయమని, ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. కులం, మతం కంటే మానవత్వం గొప్పదని అన్ని మతాల సారాంశం అదేనని ఆయన అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని మజీద్ లలో ఆదివారం రంజాన్ మాస ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణానికి చెందిన మైనారిటీ నాయకులు అబ్దుల్ జబ్బార్ నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీం, రహీమ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. తొలిరోజు ఉపవాస దీక్ష విరమించిన ముస్లింలకు పండ్లు అందజేశారు. వంశీచంద్‌రెడ్డిని ఖాదర్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. సమాజంలో శాంతి స్థాపనకు, సర్వమానవాళి శ్రేయస్సు కోసం అందరు కృషి చేయాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ ముస్లిం ఉపవాస దీక్షలు పాటించాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకుడు మండ్లీ రాములు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, మానయ్య, బీచ్యానాయక్, మోతిలాల్, కాంగ్రెస్, మైనార్టీ నాయకులు ఖలీల్, కృష్ణానాయక్, జబ్బార్, మాసూమ్, గౌస్, ఫరీద్, అల్తాఫ్, సాదిక్, రహీమ్, రబ్బాని, అలీం, రజాక్, మహబూబ్, చాంద్ పాషా, జమీల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీశైలం, పాండురంగయ్య, కాలే మల్లయ్య, మహేశ్, సురేశ్ నాయక్, బీక్యనాయక్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కడ్తాల మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక మసీద్‌లలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మసీద్‌లలో ఆత్మీయ సమ్మిళిత సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజు దీక్షలు చేపట్టిన ముస్లింలకు పండ్లు అందజేసి దీక్షలను విరమింపజేశారు. మసీద్‌లలో తాగునీటి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, మౌలిసాబ్, అబ్దుల్ రాహూఫ్, జానిమీయా, లాయక్ అలీ, జహంగీర్‌అలీ, జావేద్, ఈర్షద్, ఇమ్రాన్, నాయకులు పాండు, రామచంద్రయ్య, వెంకటేశ్, మహేశ్, చెన్నయ్య, సురేశ్, బాబులు, యాదయ్య, రాజు, కరుణాకర్, శ్రీకాంత్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు : ఇఫ్తార్ విందులో ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం



సీసీ కెమెరాలు అందిస్తున్న దయానంద్‌గుప్తా

రంగారెడ్డి అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ మండల పరిధిలోని గూడూర్ గ్రామంలోని పలు ఆలయాల్లో సీసీ కెమెరాలను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్పల దయానంద్‌గుప్త తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించి ఉదారతను చాటుకున్నాడు. ఆలయాల పరిరక్షణ కోసమే గ్రామంలోని హనుమాన్, పోచమ్మ, మైసమ్మ, నాగుల ఆలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినట్లు దయానంద్‌గుప్త అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు దయానంద్‌గుప్తకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దూగౌడ్, షైలారం పెద్ద జంగయ్య, అశోక్, చుందుగుప్త, చిన్నయాదయ్య, విశాత్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

తలకొండపల్లి, మార్చి 2(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన రాజు కుటుంబాన్ని ఆదివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. రాజు మృతిపట్ల సంతాపం తెలిపారు. ఎన్‌బీసీ మాజీ సభ్యుడు ఆచారి పిలుపుమేరకు బీజేపీ రాష్ట్ర నాయకుడు శానమోని పాండు బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశా రు. బాలయ్య, యాదయ్య, తదితరులున్నారు.

ఘనంగా రథోత్సవం

- త్రిపురాంతకేశ్వరుడికి ప్రత్యేక పూజలు
- వైభవంగా కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఆమనగల్లు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాంనుంతల గేటు సమీపంలో గల అయ్యసాగర్ శ్రీ త్రిపురాంతకేశ్వర వీరభద్రస్వామి భద్రకాళి, సరస్వతి, శ్రీరామాంజనేయ దేవాలయాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. నిర్వాహకులు భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారు పెద్ద రథోత్సవం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రథాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి రథంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి తాళ్లతో రథాన్ని లాగి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవం అనంతరం భక్తులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



ఆమనగల్లు : రథోత్సవంలో భక్తులు

కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భట్టు నర్సిరెడ్డి, రామారెడ్డి, ఎన్‌టీ పంచాక్షరి, మల్లప్ప, కర్ణాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, వీరయ్య, పంతూనాయక్, శ్రీనునాయక్, ఆనంద్, యాదిలాల్, వైద్యనాథ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండ్ల ప్రదక్షిణ



రంగారెడ్డి అర్బన్ : బండ్ల ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నర్సింహులు గౌడ్

రంగారెడ్డి అర్బన్ : మండల పరిధిలోని కాకునూర్ గ్రామ శివారులోని మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎద్దుల బండ్ల ప్రదక్షిణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ తాళ్ల నర్సింహులుగౌడ్ ప్రారంభించారు. సుందరాపురం, నిర్దవెల్లి, లేమామిడి, కాకునూర్ గ్రామాల నుంచి రైతుల తమ ఎద్దుల బండ్లను తీసుకొచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహులుగౌడ్, కార్యవర్గ సభ్యులు మోటె శ్రీను, లక్ష్మారెడ్డి, చెట్టమోని నర్సింలు, జయమ్మ, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, కోడూరు రాములు, జట్టూరి నాగి రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, శ్రీశైలం, నర్సింలు, సత్యనారాయణ, డోల రాజు, బోద రంగయ్య, మల్లా రెడ్డి, జెట్టూరె గోపాల్‌రెడ్డి, జంగారెడ్డి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కడ్తాల్ : మండల పరిధిలోని చరికొండ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఐదు రోజులపాటు కొనసాగే బ్రహ్మోత్సవాలకు ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, యాచారం, కందుకూరు మండలాల నుంచి భక్తుల రాక నేపథ్యంలో నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తొలిరోజు రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మూలవిరాట్‌లను పట్టు వస్త్రాలతో అలంకరించి అర్చకుడు, ఆలయ నిర్వాహకుడు చక్రవర్తి శ్రీనివాసాచార్య ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నాయకులు పాలకుర్ల అద్దాల రాములు, నర్సింహగౌడ్, జంగయ్య గౌడ్, భీష్మాచారి, లక్ష్మయ్య, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ : వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

సౌత్‌జోన్ కుంగ్‌ఫూ పోటీలకు విద్యార్థిని ఎంపిక

- అభినందించిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

రంగారెడ్డి అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మహిళలు విద్యార్థులు ఆత్మస్థైర్యంతో బతకాలంటే ఆత్మరక్షణకు సంబంధించిన విద్యలో రాణించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కొందుర్గు గ్రామానికి చెందిన విద్యార్థిని నహీద్ జహన్ తెలంగాణ రాష్ట్రం నుంచి సౌత్‌జోన్ కుంగ్‌ఫూ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆదివారం విద్యార్థినిని అభినందించి ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేశారు. 45 కేజీల జూనియర్ విభాగంలో మారుమాల నిరుపేద విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషమని ఆయన అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, బాల్‌రాజ్, కుంగ్‌ఫూ మాస్టర్లు రమేష్, శ్రీకాంత్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను అరికట్టండి

షాద్‌నగర్ అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో రోజు రోజుకూ పెరిగిపోతూ మనుషులపై దాడి చేస్తున్న కుక్కల బెడదను అరికట్టాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్ కుమార్తె కుక్కల దాడిలో గాయపడడంతో ఆదివారం ఎమ్మెల్సీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణంలో కుక్కల బెడద పెరిగి పిల్లలకు ప్రాణాంతకంగా మారాయని అన్నారు. స్వేచ్ఛగా తిరుగాల్సిన పిల్లలు భయం గుప్పిట్లో ఉంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి, కుక్కల బెడదను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ వెంట బీఆర్‌ఎస్ నాయకులు నడికూడ రఘునాథ్‌యాదవ్, జెఆర్ దినేష్‌సాగర్‌లు ఉన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

చాదర్‌ఘాట్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిరుపేద రైతుల వ్యవసాయ భూములను ఆక్రమించుకుని వెంచర్లుగా మార్చి భయభ్రాంతులకు గురిచేస్తున్న బట్టర్‌ఫ్లై రియల్‌ఎస్టేట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతుల తరఫున హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం మలకపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీకి బట్టర్‌ఫ్లై రియల్ ఎస్టేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు మల్కేడి వెంకటకిషన్ జీ, మంచుకొండ హైమావతి, నేనావత్ చంద్రునాయక్, జటావత్ రాములుతో కూడిన బృందం ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ రియల్‌ఎస్టేట్ దౌర్జన్యాలకు సహకరిస్తున్న ఆమనగల్లు మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీసు అధికారులు, భూములను పరిశీలించకుండా వెంచర్లకు అనుమతిచ్చిన డీటీసీపీ అధికారులపై న్యాయవిచారణ జరిపి నిరుపేద రైతులకు జరుగుతున్న అన్యాయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేవలం సర్వేనంబర్లను అడ్డుపెట్టుకుని నిరుపేద రైతుల భూములను దౌర్జన్యాలతో ఆక్రమించి డీటీసీపీ అధికారులకు తప్పుడు పత్రాలను చూపించి వెంచర్లకు అనుమతి తెచ్చుకుని ప్లాట్లను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్‌లో ఈ రియల్ ఎస్టేట్ యాజమాన్యం వెంచర్లు చేస్తూ ఏకంగా పోలీస్‌స్టేషన్ నిర్మాణానికే ఇక్కడి అక్రమ నిధులను వెచ్చించి అటు పోలీసులను, ఇటు రెవెన్యూ అధికారులను తమకు అనుకూలంగా మలచుకుని నిరుపేద రైతులపై దౌర్జన్యాలకు పాల్పడుతుందని ఆయన వివరిస్తూ వీటిని ఎదురించిన గిరిజన రైతు నైనావత్ చంద్రునాయక్‌పై అక్రమంగా 20 దొంగతనాల కేసులను పెట్టించి వేధిస్తున్నారన్నారు. వెంచర్‌కు చుట్టూ ఫెన్సింగ్ వేసి అందులో మధ్యలో ఉన్న దళిత రైతు మల్కేడి వెంకట కిషన్ జీకి చెందిన 3ఎకరాల భూమిలోకి వెళ్లకుండా గేటుకు తాళం వేశారన్నారు. కోట్లాది రూపాయల విలువగల నిరుపేద రైతుల భూములను పరిరక్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించి వాస్తవాలను బయటపెట్టాలని న్యాయవాది రాపోలు భాస్కర్ బాధిత రైతుల తరఫున ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఏ ఎస్సై సక్రూనాయక్

యాచారం, మార్చి 2(ఆంధ్రజ్యోతి): యువత మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారమందించాలని యాచారం ఏఎస్సై సక్రూనాయక్ చెప్పారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు వెళుతున్న వారిని కలిసి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్‌కార్డు నెంబర్, బ్యాంక్ ఖాతా నెంబర్, ఓటీపీ అడిగితే చెప్పరాదన్నారు. మహిళలను ఎవరైన వేధిస్తే వెంటనే డయల్ 100కు సమాచారమందించాలని ఆయన సూచించారు.

గోల్‘మాల్’

(5వ పేజీ తరువాయి)

ఎకరంన్నర భూమి కొనుగోలు చేసి బస్టాండ్ నిర్మించారు. స్వాధీనం చేసుకొని సేవలు అందించాలని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులను కోరారు. అయితే అటుపక్క ఉన్న నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు ఒప్పుకోకపోవడంతో రంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించిన బస్టాండ్‌ను వృథాగా మిగిలిపోయింది. దీని విలువ నేడు బహిరంగ మార్కెట్‌లో రూ.6 కోట్లుంది.

పట్టించుకోక పరేషాన్

ఆ ఎకరంన్నర భూమి వృథాగా ఉండడంతో కొందరు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా సహకార శాఖ కార్యాలయ భవన నిర్మాణం కోసం కొంత స్థలం కేటాయించి భవనం నిర్మించారు. మిగిలిన స్థలంలో మాల్ గ్రామ పంచాయతీ అధికారులు 2013లో రూ.21 లక్షలతో పనులు ప్రారంభించి 2014 మేలో 15 షట్టర్లు ప్రారంభించారు. వాటిలో మాల్, నల్లవెల్లి, తమ్మలోనిగూడ, కిషన్‌పల్లి తదితర గ్రామాలకు చెందిన కూరగాయల విక్రయందారులకు అద్దెకిచ్చారు. నాలుగు నెలలపాటు క్రయవిక్రయాలు సాగాయి. పందుల బెడదతో వ్యాపారులు నల్గొండ పరిధిలోని కూరగాయల మార్కెట్‌కు తరలిపోయారు.

ప్రస్తుతం పార్కింగ్‌కు..

2014 నుంచి దుకాణా సముదాయలతోపాటు బస్టాండ్ వృథాగా ఉన్నాయి. క్రూయిజర్లు, లారీలు కార్లు నిలపడానికి ఈ స్థలాన్ని వాడుకుంటున్నారు. దీనిని కూడా కాజేయడానికి కొందరు నాయకులు యత్నిస్తున్నట్లు సమాచారం. వృథాగా ఉన్న షటర్లను వినియోగంలోకి తెస్తే ప్రతి నెలా గ్రామ పంచాయతీకి రూ.లక్షా 50 వేల ఆదాయం వస్తుందని స్థానికులు చెబుతున్నారు. దుకాణా సముదాయం వద్ద తాగునీటి సంపుతోపాటు వాటర్ టాంకు, మూత్రశాలలు, మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలని వ్యాపారులు కోరుతున్నారు. జిల్లా అధికారులు ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని మాల్ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ స్థలం విలువ బహిరంగ మార్కెట్లో రూ.6 కోట్లకు పైనే పలుకుతుందని గ్రామస్తులు 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

మహిళా సాధికారతే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

- టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఆదివారం మహిళా జాబ్‌మేళా నిర్వహించారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతమైంది. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల నుంచి మహిళలు, నిరుద్యోగ యువత మేళాకు పెద్దఎత్తున తరలివచ్చారు. తుక్కుగూడ సమీపంలోని ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాల కల్పనకు దరఖాస్తులు స్వీకరించారు. రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మహిళా జాబ్‌మేళా ద్వారా రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటికే జాబ్‌మేళా ద్వారా సుమారు 500 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారికి ఆర్థిక భరోసాను అందించి అన్ని రంగాలలో రాణించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన,



మాట్లాడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి సమగ్రాభివృద్ధే తమ ధ్యేమన్నారు. మహిళలు, యువతులకు వివిధ రంగాల్లో రాణించేందుకు ఉచిత నైపుణ్య శిక్షణ కూడా ఇప్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతులు, మహిళలు మాట్లాడుతూ మహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి వారి ఎదుగుదలకు సహకారం అందిస్తున్న రాఘవేందర్ రెడ్డి, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు లావణ్య, ఉష, శ్రీకాంత్, టాస్క్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు రచ్చశ్రీరాములు, రాజశేఖర్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీను, మల్లయ్య, చంద్రశేఖర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి



పరీక్షలు చేయించుకుంటున్న ట్రైనీ ఎస్సై శిరీష

చేవెళ్ల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ట్రైనీ ఎస్సై వనం శిరీష తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో నగరానికి చెందిన మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని శిరీష ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం ట్రైనీ ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఉచితంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీటీసీ సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి వెంకటేశ్‌బాబు, యువనాయకులు కుమార్, పాషా, తరుణ్ పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో 6న వైద్యశిబిరం

చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రిలో ఈనెల 6న ఉచితంగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్యులతో ఆర్థరైటిస్ శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటి వరకు 50 మందికి పైగా మోకాలు మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. కీళ్ళ (మోకాలు, తుంటి) నొప్పులకు సంబంధించిన వైద్యం కొరకు ప్రజలు శిబిరంలో పరీక్షలు చేసుకోవాలని సూచించారు.

వృద్ధాశ్రమంలో కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆదిబట్ల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానగర్‌లోని మాతాపితరుల సేవాసదన్‌లో ఆదివారం తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్, మాక్సివిజన్ ఐహాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వృద్ధులతోపాటు, ఎన్‌ఎస్‌జీ, ఆక్టోపస్, టీజీఎస్పీ మూడవ బెటాలియన్‌కు చెందినవారు ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఆశ్రమ వృద్ధులకు విందు ఏర్పాటు చేశారు. ఆశ్రమానికి పలువురు విరాళాలు అందజేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ఈర్లపల్లిలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ రాజశేఖర్

చేవెళ్ల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఈర్లపల్లి మాజీ సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్ తెలిపారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ.10లక్షలు, ఎస్డీఎఫ్ నిధులు రూ.5లక్షలతో చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లిలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ సర్పంచ్ మున్నూర్ నర్సింలు, నాయకులు శ్రీనివాస్, రాఘవేందర్, సురేందర్‌గౌడ్, అనంతరెడ్డి, రాజేశ్, ఖాజా, భిక్షపతి, శివశంకర్‌గౌడ్, రాజు, పరమేశ్, భాస్కర్, పకీర్, సురేశ్, ప్రసాద్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అర్జున్ రావు

ఆమనగల్లు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని ఆయన అన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమానికి అర్జున్‌రావు హాజరయ్యారు. బీఆర్‌ఎస్ నాయకులు నాయకులు, కార్యకర్తలతో ఆవిష్కరించారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో అర్జున్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రచార ఆర్భాటమే తప్ప సాధించిన ప్రగతి ఏమీలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌పై ప్రజల ఆశలు సన్నగిల్లాయని, ప్రజా వ్యతిరేకతను గ్రహించిన ఆ పార్టీ నాయకులు ప్రజల దృష్టిని మళ్లించడానికి సాగిస్తున్న ఎత్తుగడలను తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులు ఎప్పటకప్పుడు ఎండగట్టాలని అర్జున్‌రావు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు పూర్వవైభవం మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, మాజీ ఎంపీటీసీ కుమార్, నాయకులు శ్రీనునాయక్, పంతూనాయక్, పరమేశ్, వెంకటయ్య, లక్ష్మణ్, కుమార్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి చేయూత

కడ్తాల్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడబిడ్డ వివాహానికి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ చేయూతనందించారు. కడ్తాల గ్రామానికి చెందిన డేరంగుల ఎల్లమ్మపాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహం ఆదివారం జరిగింది. జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా దశరథ్ నాయక్ రూ.21వేల నగదుతో పాటు పట్టుచీరను పెళ్లికూతురుకు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5వేలు అందించారు. బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు పాండు, లాయక్‌అలీ, లక్ష్మణ్, యాదయ్య, వెంకటేశ్, రాజు, జగన్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వాలు విఫలం



సమస్యలు తెలుసుకుంటున్న రాంచందర్, శ్రీనివాస్

రంగారెడ్డి అర్బన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష చూపించడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నట్లు సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రాంచందర్, బి.శ్రీనివాస్‌లు ఆరోపించారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ బృందం గ్రామంలో సమస్యల పట్ల తీసుకున్న అర్జీలను మండల స్థాయి అధికారులకు నివేదికలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కుమార్, మిద్దె యాదయ్య, ఆర్.శేఖర్, ఎస్ రాములు, జంగయ్య, ఎ.వెంకటయ్య, భిక్షపతి, ఎనర్సింహ, కె.శంకరయ్య, ఎ.రాజు, ఎ.శ్రీను. ఎ.జగన్ తదితరులున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

రంగారెడ్డి అర్బన్/యాచారం, మార్చి 2(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్‌పల్లిలో ఆదివారం బైర్కాన్‌పల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను సదర్ శ్రీను యాదవ్ ప్రారంభించారు. లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతీసంవత్సరం శ్రీను యాదవ్ స్పాన్సర్‌గా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రూప్లానాయక్, వెంకటేష్ యాదవ్, ద్రోణాచారి, యాదగిరి యాదవ్, రాజేష్, లింగం, సల్మాన్, బాబు యాదవ్, అర్జున్, జ్ఞానేశ్వర్, శివ యాదవ్, వెంకటేష్, కృష్ణయ్య, యాదగిరి, నరసింహ, వరుణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. యాచారం మండలంలోని అయ్యవారిగూడ గ్రామంలో రాజునాయక్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఇటీవల నందివనపర్తికి చెందిన పలువురు వ్యక్తులు రోడ్డు ప్రమాదాల్లో గాయపడడంతో నలుగురికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయమందించారు. బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్, గణేష్, యాదయ్య తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

ఆమనగల్లు : ఉద్యోగ, ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని డీ సీసీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుస్తూ కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి పథకాలు చేపట్టి మరికొందరికి ఉపాధి చూపాలని ఆయన అన్నారు. ఆకుతోటపల్లి గ్రామానికిచెందిన దొడ్డమోని వెంకటేశ్ ఆకుతోటపల్లి గేటు చౌరస్తా లో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి పథకాన్ని ఆదివారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పను ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : కాంగ్రెస్ తలకొండపల్లి మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలుచోట్ల మొక్కలు నాటారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు మోహన్‌రెడ్డి, అజీమ్, రవీందర్ యాదవ్, అంజయ్య, రాములు, యాదగిరి, ఆరీఫ్, కృష్ణ, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభాకర్‌రెడ్డికి ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కిషన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.